## కలెక్టరేట్ స్పందనకు 120 వినతులు

**-రీ ఓపెన్ అయిన వాటి దరఖాస్తుదారులతో మాట్లాడాలి**
**- క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలి**
**-కలెక్టర్ సూర్యకుమారి**

వినతుల స్వీకరిస్తున్న కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: సోమవారం కలెక్టరేట్ నందు నిర్వహించిన స్పందన కు ప్రజల నుండి 120 వినతులు అందాయి. వీటిలో వైద్య శాఖకు 17, డి.ఆర్.డి.ఏ కు 09, హౌసింగ్ కు 7, మున్సిపల్ శాఖ కు 09, ఇతర శాఖలకు సంబంధించి 28 అందగా అత్యధికంగా రెవిన్యూ కు సంబం ధించి 44 వినతులు అందాయి. ముఖ్యంగా సదరం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, గృహాల కోసం విజ్ఞప్తులు వచ్చాయి. ఈ వినతులను జిల్లా కలెక్టరు ఎ. సూర్య కుమారి, జె.సి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు ఉప కలెక్టర్లు సుదర్శనదొర, సూర్యనారాయణ, పద్మావతి స్వీకరించారు. అనంతరం అధికారుల తో కలెక్టర్ మాట్లాడుతూ రీ ఓపెన్ వినతుల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అర్ధవంతమైన సమాధానాలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. రీ ఓపెన్ అయిన దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదరులతో మాట్లాడిన తర్వాతనే డిస్పోజ్ చేయాలనీ ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా రీ ఓపెన్ దరఖాస్తులను పరిష్కరించక పోతే తర్వాత డిస్పోజ్ చేయడానికి కుదరదని తెలిపారు.

### క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలి

క్షయ వ్యాధి తో బాధ పడుతు చికిత్స పొందుతున్న వారు జిల్లాలో 350 మంది ఉన్నారని వారిని మానవత్వం తో ఆదుకోడానికి అధికారులు ముందుకు రావాలని కలెక్టర్ స్పందన లో పిలుపునిచ్చారు. చికిత్స పొందుతున్న వారి భోజన, ఇతర ఖర్చుల కోసం నెలకు 700 రూపాయలు గానీ వస్తు రూపేణా కానీ సహాయాన్ని అందించాలని కోరారు. వ్యాధిగ్రస్తులలో పిల్లలు కూడా ఉన్నారని వారిని ఒక్కొక్కరు ఒక్కొక్కర్నీ దత్తత తీసుకొని, వారి అవసరాలకు కొంత మొత్తాన్ని లేదా సామగ్రిని సహాయం చేయాలనీ కోరారు.

## నేడే పైడిమాంబ మహా అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవాల అనంతరం జరిగే మహా అన్నదాన కార్యక్రమం నేడు అమ్మవారి దేవస్థానం చదురు గుడి ప్రాంగణ ంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ కిషోర్ కుమార్ తెలి పారు. ఉదయం 11 30 నిమిషముల నుండి ఆలయం వద్ద భారీ అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. దీనికి జిల్లాలో ఉండే ప్రముఖు లంతా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామని భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు తలెత్తకుండా చూస్తామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉండే భక్తులంతా ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

## జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి పోటీలకు బాడంగి విద్యార్థి

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: మండలం లో జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తాట్టి అమన్ ఈనెల 18న విజయనగరం జిల్లా కేంద్రంలోగల శ్రీ చలపతి పాఠశాలలో జిల్లా స్థాయి జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలలో జిల్లా వ్యాప్తంగా 162 పైగా పాఠశాలలనుండి 250కి పైగా ప్రోజెక్టులు పోటీపడగా బాడంగి విద్యార్థి అమన్, గైడ్ టీచర్ ఎస్ఎస్ఎం రమేష్ రూపొందించిన పప్పుధాన్యాలనుండి అధికమొత్తంలో ప్రోటీన్లు పెంపొందించటం అనే అంశంలో జిల్లా ప్రధమస్థానం పొంది రాష్ట్రస్తాయికి ఎంపిక అయ్యారు విద్యార్థి అమన్,గైడ్ టీచర్ రమేష్ ని పాఠశాల హెచ్ ఎం త్రినాథరావు అభినందిస్తూ చిరు సన్మానం చేసి రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రమేష్, ప్రసాద్, భాస్కర్, ఈశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం కప్ నియోజకవర్గ పోటీల్లో ప్రతిభ

విశాలాంధ్ర-గరివిడి: ఇటీవల జరిగిన సీఎం కప్ నియోజకవర్గ పోటీలలో స్థానిక శ్రీరామ్ విద్యాపీఠం విద్యార్థుల ఎంపిక య్యారు. సీఎం కప్ పురస్కరించుకొని, శ్రీరామ్ జూనియర్ & డిగ్రీ కాలేజ్ విద్యార్థులు నియోజకవర్గం పోటీల్లో కబడ్డీలో లావణ్య, రోషిని, విశ్వేశ్వరి, మీనాక్షి, వాలీబాల్ లో భవాని, విశాలాక్షి, గణేష్ అఖిల్ సెలెక్ట్ అయి క్రీడల్లో రాణించారు. ఈ సందర్భంగా కాలేజీ కరస్పాండెంట్ కమలాకర్‌రావు, కాలేజీ ప్రిన్సిపాల్ మజ్జి భాస్కరరావు, డాక్టర్ ప్రసన్నలక్ష్మి అకడమిక్ అడ్వైజర్ బి రవి పిడి లు శ్రీనివాస్, భానుమూర్తి అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-కొత్తవలస: మండలంలో రెల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగి వెల్‌ఫేర్ అసిస్టెంట్ విజినిగిరి సన్యాసిరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గ్రామానికి సమీపంలో బైక్ పై వస్తున్న సన్యాసి రావును ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొనడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. జామి మండలం తాండ్రంగి గ్రామానికి చెందిన సన్యాసి రావుకు భార్య, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. వేపగుంట లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు.

## మరొక్కసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వండి

**ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య**

విశాలాంధ్ర-దత్తిరాజేరు: వైసిపి ప్రభుత్వం నవరత్నాలు పేరుట అందిస్తున్న పథకాలన్నీ అర్హులైన వారందరికీ అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. గడపగడపకు వైసీపీ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలో సోమవారం గడసాం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి వెళ్లి లబ్ది దారులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. జగనన్న అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మరొకసారి ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు' జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, మండల పార్టీ కన్వీనర్ కడుబండ్ రమేష్ నాయుడు, మాజీ జడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు, స్థానిక సర్పంచ్ నేతేటి దీపిక, నాయకులు నేతేటి వెంకట రమణ, బూడి గణపతి, పలు గ్రామాలు సర్పంచులు, ఎంపీటీసీసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విభజన హామీలు అమలు చేసే వరకు దశలవారీ పోరాటాలు

**చలో పార్లమెంట్ మార్చ్‌ని జయప్రదం చేయండి**
**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాల కు ప్రత్యేక ప్యాకేజీ నూతన విద్యా విధానం రద్దు దేశంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని ప్రధాన డిమాండ్లతో ఈ నెల 25న ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ మార్చు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ ఆఫీస్ అమర్ భవన్ లో విద్యార్థి యువజన సంఘాలు మరియు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు కోసం నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం నూతన విద్యా విధానం రద్దు కొరకు భవిష్యత్తులో ఐక్యంగా దశలవారి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు కేంద్రంలో మోడీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిందని ఏదైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా నాటకాలు ఆడుతున్న మోడీకి కాలం దగ్గర పడే సమయం ఆసన్నమైనదని మోడీ కాషాయీకరణ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువజనలు పోరు సాగించాలని అందులో జరిగే పోరాటంలో ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎన్ నాగభూషణ్ ,కోట అప్పన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు రాము ,ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బీసపు సాయికిరణ్ యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలమండ ఆనందరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రంగరాజు, బుగత అశోక్ ఐద్వా నాయకురాలు లక్ష్మి మిడ్ డే మీల్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రవంతి, అనీషా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ సునీల్ ,బి రవికుమార్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అప్పు ఇవ్వలేదని సీసాతో తలపై కొట్టిన ఆటో డ్రైవర్

విశాలాంధ్ర-గజపతినగరం: అప్పు ఇవ్వలేదని సీసాతో తలపై కొట్టిన సంఘటన మండలంలోని రామన్నపేట గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామన్నపేట గ్రామంలో ఇమిడి సెట్టి కామేశ్వరరావు కిరాణా వ్యాపారం చేస్తున్నారు అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పంటల రాంబాబు సరుకుల కోసం కామేశ్వరరావు దుకాణం వద్దకు వెళ్లి ఘర్షణపడి ఇంటికి వెళ్లిపోయాడు మరల మద్యం సేవించి ఆదివారం రాత్రి దుకాణం వద్దకు వెళ్లి కూల్ డ్రింక్ చేశా తో కామేశ్వరరావు ను తలపై కొట్టి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన కామేశ్వరరావు ను గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించారు గజపతినగరం పోలీసు లు హెడ్ కానిస్టేబుల్ అంజిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న వైసీపీ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: విజయనగరం కలెక్టరేట్ ముందు తెలుగు యువత నాయకులు నిరసన తెలియజేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధికి కార్పొరేషన్ల ద్వారా రుణాలివ్వాలని, బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,జిల్లాలో పారిశ్రామిక క్యారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ సూర్యకుమారి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూతెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోగిరి పైడిరాజు, నియోజకవర్గ అధ్యక్షులు గంటా రవి మాటాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక యువత దారుణంగా మోసపోయారని, యువత కి ఆసరాగా ఉన్న నిరుద్యోగ భృతి రద్దుతో పాటు కనీసం ఒక్క ఉద్యోగం భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగంలో కూడా ఉపాధి అవకాశాలు లేవని, కొత్త పరిశ్రములు తీసుకురాకపోగా, ఉన్నవాటిని తరమడంతో యువత రోడ్డున పడ్డారని అన్నారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోగిరి పైడిరాజు, నియోజకవర్గ అధ్యక్షులు గంటా రవి, పట్టణ అధ్యక్షులు మతా బుజ్జి, పార్లమెంట్ అధికార ప్రతినిధి చిప్పాడ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతదేహంతో 3 గంటల పాటూ ధర్నా

**- రెండు కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్**
**- సీఐ బాల సూర్యారావు హామీతో మృతదేహం తరలింపు**

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పక్కింటి వాళ్ళు తిట్టారని ఓ యువకుడు మనస్థాపంతో ఆత్మహత్యచేసుకున్న సంఘటన తీవ్ర కలకలం రేపింది. పోలీస్ స్టేషన్ ఎదుట బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతదేహంతో మూడు గంటలపాటూ స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట సోమవారం బంధువులు ధర్నాకు దిగారు. వివరాల్లోకి వెళితే... ఎస్‌కోటకు చెందిన కాళ్ళ కిరణ్(23) పక్కింటివారి వేధింపులు తట్టుకోలేక శనివారం గడ్డి మందు తాగి అవస్మారక స్థితిలోకి వెళ్ళాడు. యువకుని పరిస్థితి విషమంగా ఉండటంతో ఎస్.కోట సీహెచ్‌సీ నుండి విశాఖ కేజీహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. విశాఖ కేజీహెచ్ లో పోస్టుమార్టం ముగిసిన అనంతరం కిరణ్ మృతదేహాన్ని తీసుకుని కుటుంబ సభ్యులు నేరుగా సోమవారం మద్యాహ్నం 3.30 గంటలకు ఎస్.కోట పోలీసుస్టేషన్ ఎదురుగా విశాఖ-అరకు ప్రధాన రహదారిపై బైఠాయించారు. దీంతో ఇటు విశాఖ, అటు అరుకు వెళ్లే ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ యింది. కొత్తవలస సీఐ బాల సూర్యారావు, వేపాడ, ఎల్.కోట ఎస్.ఐ లు రాజేష్, ముకుందరావు, మూడు స్టేషన్లకు చెందిన పోలీసులు మృతదేహంతో రోడ్డుపై బైఠాయించిన వారిని సముదాయించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కిరణ్ మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసే వరకు ఆందోళన విరమించేదిలేదని కూర్చున్నారు. సీఐ సూర్యారావు, పోలీసులు ఆందోళన కారులను పక్కకు లాగేసేందుకు చేసిన ప్రయత్నాలు కూడా బెడిసికొట్టాయి. ఎట్టకేలకు స్థానిక పెద్దలు కలుగజేసుకుని మృతుని కుటుంబీకులకు సీఐ సూర్యారావుతో స్పష్టమైన హామీ ఇప్పించారు. ఇదే మృతుని సోదరుడు మా తమ్ముని మరణానికి కారణమైన వ్యక్తులపై కేసు నమోదు చేయకపోతే పోలీసు స్టేషన్ ముందు ఆత్మాహుతి చేసుకుంటానని సీఐ ముందు వెల్లడించారు. సీఐ సూర్యారావు హామీతో మృతదేహాన్ని స్టేషన్ ముందు నుంచి స్మశాన వాటికకు తరలించారు. అనంతరం సీఐ బాల సూర్యారావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆదిలక్ష్మి, దేవి అనే వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. కాగా భారీగా జామ్ అయిన ట్రాఫిక్ ను క్లియర్ చేసేందుకు పోలీసులకు అరగంటకు పైగా సమయం పట్టింది. ఇదిలావుండగా గడ్డి మందు తాగి మృతి చెందిన కిరణ్ వ్రాసిన లేఖను కూడా పోలీసులు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. మొత్తానికి మృతదేహంతో రోడ్డుపై బైఠాయించిన విషయమై జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ ఆరాతీశారు.

**WANTED FACULTY**

**Jesus Dogga College of Education** Church Road, chipuruvalasa, Kottavalasa, Vizianagaram.

Applications are invited from eligible candidates as per NCTE & AU norms.

Lecturers in following subjects (M.ped, PHYSICS, SOCIAL, SCIENCE, ENGLISH, M.V.A & M.F.A) Application should reach this office. on or before **25-11-2022.**

Cantact No. **9440252360, 7013003460**

Email: j555.777p@gmail.com **Correspondent**

**WANTED FACULTY**

**Jesus the saviour of nations college of eductions.** Christ center, Gangubudi village, L.Kota(mandal), Vizianagaram.

We invited the application from eligible candidates as per NCTE & AU norms.

Lecturers in following subjects BOTANY, SOCIAL, PSYCHOLOGY, PHILOSOPHY, & ENGLISH. Application should reach to office on or before **25-11-2022.**

cantact no. **9989030927, 7013003460**

Email: jtsn157@gmail.com **Correspondent**



## గర్భిణులకు కుర్చీలు విస్తరణ

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : మానవతా దృక్పథంతో గర్భిణులకు కుర్చీలు పంపిణీ చేశారు. సాలూరు పట్టణం రామా కాలనీ అంగన్వాడి-3 లో ఉన్న గర్భిణీ స్త్రీలు, బాలింతలు కింద కూర్చోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి ఆ కాలనీ వాస్తవ్యులు పిల్లా వేణుగోపాల జ్ఞాపకార్థంతో వారి కుమారుడు అనిల్ కుర్చీలను అంగన్వాడి అర్బన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బలగరాద ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

## ద్విచక్రవాహనం వేలం

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: ఎల్విన్ పేట సర్కిల్ పరిధిలో ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్లో నాటు సారా కేసులో స్వాధీనుపరుచుకున్న ద్విచక్ర వాహనమైన హీరో ఐ స్మార్ట్ వాహనాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం 22వ తేదీన కురుపాం పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలంపాట నిర్వహించుచున్నామని ఎల్విన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ షణ్ముఖ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తి గల అభ్యర్థులు ఈ వేలంపాటలో పాల్గొని వాహనమును కొనుగోలు చేసుకోవాలని ఈ వేలం పాట కు ఉన్నతాధిరుల సమక్షం లో జరుగుతుందని తెలియజేసారు.

## ఘనంగా మత్స్యకార దినోత్సవం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రపంచ మత్స్యదినోత్సవాన్ని కలెక్టరు కార్యాలయంలో నిర్వహించారు. నరసాపురంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లానుండి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, జిల్లా అధికారులు, మత్స్యకార సంఘ నాయకులు, మత్స్యకారులు కలెక్టరు కార్యాలయంనుండి వర్చువల్ గా వీడియా కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్య కార్పొరేషన్ డైరెక్టరు పి .పార్వతీమురళీ కృష్ణ, జిల్లా మత్స్యకార సంఘ ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మణరావు, జిల్లా మత్స్యశాఖాధికారి వి.తిరుపతయ్య, మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు డి.గోపీకృష్ణ, నాగమణ, విలేజ్ ఫిషరీస్ సహాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు (భవన నిర్మాణ కార్మికులు) గాయాలైన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసుల వివరాలివి సీతానగరం మండలం ఆర్. వెంకంపేట గ్రామానికి చెందిన గర్భాపు రవి తాపీమేస్త్రీ గా పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం తన భార్య ఉమను తీసుకొని తాపీ పనికై బైక్‌పై బొబ్బిలి వెళ్తుండగా ఆర్. వెంకంపేట కూడలి వద్ద ప్రధాన రహదారిపై బొబ్బిలి నుండి సీతానగరం వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో భార్యాభర్తలిద్దరూ తుళ్ళి రోడ్డుపైపడ్డారు. ఈ రోడ్డు ప్రమా దంలో రవి, ఉమాలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్‌పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

## స్పందన అర్జీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ నిశాంత్ కుమార్**

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: స్పందన కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. 91 దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో అందాయి. స్పందనలో వచ్చిన అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా సంబంధిత జిల్లా అధికారులను కలెక్టరు నిశాంత్ కుమార్ ఆదేశించారు.భామిని మండలం మనుమకొండ గ్రామంలో 42 మంది గిరిజన కుటుంబాలు 20 సంవత్సరాలుగా నివసిస్తున్నామని, సర్వే నెంబర్ 57-1 విస్తీర్ణంనకు మొత్తం ఎకరములు 14.96 సెంట్లు భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని నిమ్మల అన్నయ్య మరియు గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.సాలూరు మండలం దలేవలస గ్రామానికి చెందిన గ్రామస్తులు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలని, త్రీఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని మువ్వల కమ్మయ్య, గ్రామస్తులు అర్జీ అందజేశారు.సీతంపేట మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన ఎస్.సుశీల గ్రామానికి పంచాయతీ కార్యాలయాన్ని మంజూరు చేయాలని కోరారు.జమ్మడుగూడ నుండి బంబడగూడ బీటీ రోడ్డు పనులు ప్రారంభించారని, కానీ నేటికీ పూర్తి కాలేదని, వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని కోరుతూ సీతంపేట మండలం కొత్త గూడ గ్రామానికి చెందిన ఎస్.సుశీలదరఖాస్తు సమర్పించారు. గుమ్మలక్ష్మీపురం మండలం పి.ఆమటి గ్రామానికి చెందిన ఎం.వల్లభుడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు.గుమ్మలక్ష్మీపురం మండలం వంజరపుగూడ గ్రామానికి చెందిన ఎం.అనంతరావు తాను సాగుచేసుకుంటున్న అటవీ సాగు భూమిని సర్వే చేసి, సాగుభూమికి పట్టా ఇప్పించాలని కోరారు.పార్వతిపురం మండలం సీతంపేట గ్రామం నుండి పార్వతిపురం రావడానికి సరైన రోడ్డు సదుపాయం లేదని, రోడ్డు నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ రోడ్డు నిర్మాణం పనులు నేటి వరకు పూర్తికాలేదని వెంటనే రోడ్డుపనులు మొదలు పెట్టుటకు చర్యలు తీసుకోవాలని ఎం.సవరు కోరారు. పార్వతిపురం మండలం సీతంపేట గ్రామంలో గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చెరువు పనులు చేపట్టారని, కాని నేటికీ పూర్తి కాలేదని అందువలన వర్షం కురిస్తే వీధిలోకి నీరు బురదతో నిండిపోతుందని కావున చెరువు పనులు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఎం.సవరు అర్జీ అందజేశారు.కొమరాడ మండలం రావికల్లవలస గ్రామానికి చెందిన దివ్యాంగుడైన వి.శంకరరావు మూడు చక్రాలుబండిని ఇప్పించగలరని కోరారు.పార్వతీపురం మండలం బలగుడబ గ్రామానికి చెందిన సత్తి.సరోజిని కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామానికి చెందిన పి.సుందరమ్మ పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.వరహాలు, జిల్లా మలేరియా అధికారి కె. పైడి రాజు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఔషద నియంత్రణ అధికారి ఏ.లావణ్య, జిల్లా రవాణా అధికారి ఎం.శశి కుమార్, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. శ్రీను బాబు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్. కె. పూర్ణ చంద్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలు పరిష్కరించండంటూ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-సీతంపేట: గిరిజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సంత మార్కెట్ నుండి ఐటిడిఏ అడవితల్లి విగ్రహం వరకు గిరిజన సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఐక్యవేదిక నాయకులు, నిరుద్యో సంఘాల నాయకులు ర్యాలీ చేసుకుంటూ ఐటిడిఏ ముఖ ద్వారం వద్ద బోయ, వాల్మీకి, బెంతువరియాలు, మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చ వద్దని ఆనంద్ శామ్యూల్ కమిషన్ జీవో నెంబర్ 52 రద్దు చేయాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని, గిరిజన చట్టాల అమలుచేయాలని, ఐటిడిఏ సీతంపేటలో కొన సాగించాలని, ఎస్ టి సబ్ ప్లాన్ నిదులతో గిరిజన గ్రామాలు అభివృద్ధి చెయ్యాలని కోరారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఐటీడీఏ పీవో బి. నవ్యకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నిమ్మక జయకృష్ణ, పడాల.భూదేవి, ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ, గేదల రవికుమార్, బిడ్డిక. తేజేశ్వరావు, హిమరిక.మోహన్, బిడ్డిక అప్పారావు, హిమిరిక ప్రసాద్, ఉమామహేశ్వరావు, కాంతారావు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా అందజేత

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణ పంచాయతీ పరిధి, బాసూరువారి వీధి 9వ నెంబర్ సచివాలయం, 13వ వార్డు నెయ్యిల వీధిలో ఇటీవల జెంపా శేఖర్ మృతిచెందడంతో సోమవారం ఆ వార్డు ఏగ్రీవ మున్సిపల్ కౌన్సిలర్ బాసూరు కాంతారావు సోమవారం రూ.10వేలు నగదును మృతుడు భార్య లక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా వివిధ కారణాల వలన కుటుంబ పెద్దదిక్కును కోల్పోతే లక్ష బీమాను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భరోసా కల్పించారని తెలిపారు. మిగతా రూ.90వేలు నామినీ అయిన భార్య వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని సచివాలయ అడ్మిన్ శివకృష్ణ, వెల్ఫేర్ సెక్రటరీ వాసుదేవరావులు తెలిపారు.

## కత్తితో దాడి : యువకునికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : చురకత్తితో దాడి చేయడంతో యువకునికి గాయా లైన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసుల వివరాలివి..పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన చిటికెల జగదీశ్ తన స్నేహితులు మత్రాపు మహేష్, జంబాడ ఈశ్వరరావు మరికొంతమందితో కలసి పార్వతీపురం దరి అడ్డాపుశీల శివాలయం దగ్గర తోటలో పిక్నిక్ కు వెళ్ళి జనాల మధ్య తిరిగి వస్తుండగా మీసాల చందు అనే కుర్రవాని భుజంకు ఢీ కొనడంతో చందు, జగదీశ్ ల మధ్య వివాదం జరిగింది. ఆ వివాదంలో చందు చురకత్తితో దాడిచేసి పొడవడంతో జగదీశ్ కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్నేహితులు వెంటనే మోటార్ సైకిల్ పై పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న కంటైనర్ పట్టివేత

**వాహనం సీజ్, ఇరువురు అరెస్టు**

విశాలాంధ్ర-సాలూరు రూరల్: ఒడిశా నుండి సాలూరు మీదుగా అక్రమంగా పశువులను తరలిస్తున్న కంటైనర్ ను రూరల్ ఎస్సై ప్రయోగ మూర్తి సీజ్ చేసి, డ్రైవర్ తోపాటు పశువుల యజమానిని అరెస్టు చేసారు. సోమవారం సాయంత్రం ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం కొట్ పాడ్ నుండి సాలూరు మీదుగా మానాపురం సంతకి అక్రమంగా పశువులను తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు మండలంలోని జాతీయ రహదారిపై జీగిరాం గ్రామం వద్ద సిబ్బందితో కాపు కాసామన్నారు. అదే సమయంలో అటుగా వస్తున్న కంటైనర్ ని ఆపి తనిఖీ చెయ్యగా, అందులో 30పశువులు ఉన్నట్లు గుర్తించామన్నారు. వాటిని తరలించేందుకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పశువులను స్వాధీనం చేసుకొని, వాహనాన్ని సీజ్ చేసామన్నారు. అలాగే కంటైనర్ డ్రైవర్ కుమన్ హరిజన్ తోపాటు పశువుల యజమాని జి. తునలపై కేసు నమోదు చేసి అరెస్టు చేసామన్నారు.

## సీతానగరం అయ్యప్ప స్వాముల సన్నిధానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోనిసువర్ణముఖి నదికి పక్కనే గల శ్రీధర్మశాస్త్రం సన్నిధానంలో నిర్వహించిన అయ్యప్పస్వాముల పూజా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జోగారావు సోమవారం సందర్శనచేసి స్వాముల పూజలో పాల్గొన్నారు. మండల వైసీపీ సోషల్ మీడియా కోకన్వీనర్ యు.సురేష్ స్వామి, సన్నిధానం స్వాములఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని అయ్యప్ప స్వామివారినీ దర్శించుకుని ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యేను శాలువాతో ఘనం గా సత్కరించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్న మండల వైసీపీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులను కూడా ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీమామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బి.శ్రీరాములునాయుడు, వైస్ సర్పంచ్ కే అరవింద్, సీనియర్ నాయకులు ఆర్వీ, తెంటువెంకట అప్పల నాయుడు, ఎస్ గౌరీకిరణ్, శ్రీనివాసరావు, అర్ వి కిషోర్, వి గురురాజు, ఎస్ కుర్మారావు, రమేష్, స్థానిక స్వాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-భామిని: ప్రజా సమస్యలు పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం చేపడుతున్నామని ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతి అన్నారు. ఈ మేరకు బురు జోల గ్రామ సచివాలయ పరిధిలో ఎం.పి.పి తోట శాంతి కుమారి ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకు-మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి గురించి వివరిస్తూ..గ్రామాల్లో ప్రజలకు వున్న సమస్యలు పట్ల ప్రత్యేక దృష్టిపెట్టి తన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే ప్రభుత్వ అధికారులుతో మాట్లాడారు. గ్రామాల్లో గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యక్షులు తోట సింహాచలం, సర్పంచ్ మడపాన కేశవ రావు, మండల ఉపాధ్యక్షులు బొనగడ్డి ధర్మారావు, కొత్తకోట చంద్రశేఖర్, మేడిబోయిన చలపతి, జామి ప్రభాకర్, బెవర భార్గవ నాయుడు, బొడ్డేపల్లి ప్రసాద్, అగుతముడి రఘు, పాశిర్ల రామారావు, గెల్లంకి రమేష్, వలురౌతు రామారావు,

## సీతానగరం పిఏసిఎస్ నూతన అధ్యక్షులుగా కూర్మారావు

విశాలాంధ్ర-సీతానగరం: మండలకేంద్రంలోని సీతానగరం పిఏసిఎస్ నూతన అధ్యక్షులుగా స్థానిక వైసీపీ నాయకులు సాకేటి కూర్మారావును నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం విడుదలచేసిన నియామక ఉత్తర్వులను సోమవారంనాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులుమీదుగా కూర్మారావుకు అందజేసారు.ఎమ్మెల్యే ఇచ్చిన మాటప్రకారం అనుకున్న గడువులోపలే నియామక ఉత్తర్వులు అందజేయడంతో కూర్మా రావు, మండల ప్రజా ప్రతినిధులు,సీతానగరం, పెదబోగిలి నేతలు సంతోషం వ్యక్తంచేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యనక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యులను ప్రశంసించిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ (ఇంటి డాక్టర్ విధానం) జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్న వైద్యులను కలెక్టర్ సూర్యకుమారి స్పందన లో అభినందిస్తూ మెమెంటో లను అందజేశారు. గత రెండు నెలల కాలం లో ప్రజలకు చెరువుగా వైద్యం చేస్తూ మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ వైద్యుల జాబితాను ప్రకటించింది. వీరిలో జిల్లాకు చెందిన తెర్లాం వైద్యాధికారి డా. రవికుమార్, ఎల్.కోట నుండి డా.మురళీ కృష్ణ, కొండ వెలగాడ నుండి డా. ప్రశాంత్ రాజ్, వాడాడ నుండి డా. సంతోష్, చల్లపేట నుండి డా సంజయ్ రాణి లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యుల అవార్డు లను అందుకున్నారు. కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రమణకుమారి, డి.సి.హెచ్.ఎస్. డా.నాగభూషణ రావు సూపరింటెండెంట్ డా. పద్మ లీల, తదితరులు పాల్గొన్నారు.

## సోంపురంలో భారీ అన్నసమారాధన

### ప్రసాదాలు స్వీకరించిన వేలాదిమంద భక్తులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం గ్రామంలో గల శివాలయం అవరణలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో వేలాదిమంది భక్తులు పాల్గొని అన్న ప్రసాధాలుస్వీకరించారు.కార్తీక మాసం 3వ సోమవారం పురస్కరించుకుని శివాలయం దగ్గర గ్రామ సర్పంచ్ మరిపిండి గంగరాజు గ్రామ పెద్దల సహకారంతో ప్రతీ ఏటా కార్యక్రమం చేస్తున్నారు. కాగా సోమవారం ఏర్పాటు చేసిన అన్న సమారాధలో సోంపురం, అరిగిపాలేం, జాకేరు, చుట్టుపక్కల నుండి 3వేలకు పైగా భక్తులు పాల్గొని ప్రసాధాలు స్వీకరించారు.అలాగే జగ్గయ్యపేట గ్రామంలో బోకం వారి కళ్లాలు దగ్గర ఏర్పాటు చేసిన అన్న సమారధనలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అరిగిపాలేం ఏమ్.పి.టి.సి తోండవరపు వెంకట రమణ,గ్రామ పెద్దలు ఉగ్గిన శ్రీనివాస్,వంటాకు శ్రీనాద్, తదితరుల పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న మజ్జి శ్రీనివాస రావు



విశాలాంధ్ర-కొత్తవలస: మండలంలోని తుమ్మికా పల్లి గ్రామంలో గల ఉమా మహేశ్వర ఆలయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, సందర్శించి స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు, ఎమ్మెల్సీ రఘురాజు వైకాపా పరిశీలకులు సూర్యనారాయణ రాజు, జడ్.పి.టి.సి. నెక్కల శ్రీదేవి, ఎమ్.పి.పి. నీలంశెట్టి గోపమ్మ, దొగ్గ సత్య వంతుడు, గొర్లె సరయ, వైకాపా నాయకులు పాల్గొన్నారు..

## నేడు మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

విశాలాంధ్ర-విజయనగరం: విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం జిల్లాకు వస్తున్నారు. మంత్రి సోమవారం మధ్యహ్నం 1-30 గంటలకు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో బయలుదేరి 3-00 గంటలకు విజయనగరం చేరుకుంటారు. 22న ఉదయం 10-30 గంటలకు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4 గంటలకు ఎస్.కోట మండలం తాటిపూడి సమీపంలోని చిన కండేపల్లిలో శ్రీ సత్యసాయి దివ్యామృతం క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభిస్తారు. సాయంత్రం 5-30 గంటలకు విజయనగరం చేరుకుంటారు. 23న ఉదయం 9-30 గంటలకు శ్రీకాకుళం జిల్లా నర సన్నపేట బయలుదేరి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి గారితో పాటు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం విజయవాడ వెళ్లనున్నారు.

## వైభవంగా శ్రీ బసవేశ్వర గణారాధన

### -1200 మందికి వస్త్ర దానం

### - హాజరైన జడ్పీ చైర్మన్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు



విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామి లోని పదాల వీధిలో శ్రీ నీలకంఠేశ్వర దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది శ్రీ బసవేశ్వర గణారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం నాలుగవ సోమవారం నాడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా సోమవారం గణరాధన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆంద్రగోపాలకృష్ణ మాస్టారు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను, స్థానిక ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు. అతిధుల చే 1200 మందికి వస్త్రదానం చేశారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన నిర్వాహకులు వస్త్రధానంతో పాటు సాయంత్రం 6,000 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరైన చిన్న శ్రీను మాట్లాడుతూ అత్యంత భారీ ఖర్చుతో కూడిన ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అరుదుగా జరుగుతాయన్నారు. కుల సంఘం పేరుతో తమ కులానికే కాకుండా అన్ని కులాల పేదలకు వస్త్ర దానం చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు దేవాంగ సంక్షేమ సంఘానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అధ్యక్షుడు ఆంద్ర గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు తమను ప్రోత్సహిస్తున్న పెద్దలకు, స్థానిక యువతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొర్లె సరయు, ఎంపీపీ అరుణ, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, స్థానిక సర్పంచ్ చిప్పాడ లక్ష్మీ వైసిపి నాయకులు అల్లుసత్యాజీ,అల్లు పద్మ బొమ్మన సిల్క్స్ అధినేత గోరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై సమీక్ష : ఎంపీడీవో స్వరూప రాణి



విశాలాంధ్ర-దెంకాడ: మండలంలోని వివిధ గ్రామ సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అధికారులకు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల స్థాయి సమీక్ష సమావేశం ఎంపీడీవో డిడి స్వరూ పరాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న శాశ్వత భూహక్కు మీద అవేర్నెస్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు అనంతరం గడపగడప కార్యక్రమం, హౌసింగ్ మీద సమీక్ష సమావేశం నిర్వహించి జగనన్న కాలనీల మీద దృష్టి పెట్టాలని ఇంకా హౌసింగ్ మొదలు పెట్టని లబ్ధిదారులతో పని స్టార్ట్ చేయించాలని జగనన్న గృహ నిర్మాణం మీద పురోగతి లేని ఎడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ద్వారా మత్స్యకారులకు ఆర్థిక చేయూత

### ప్రపంచ మత్స్యకార దినోత్స కార్యక్రమంలో కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా మత్స్యకారులకు వివిధ రూపాల్లో ఆర్థిక చేయూత లభిస్తోందని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి అన్నారు. వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక పథకాలను కూడా ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. వేట నిషేధ భృతి, పింఛన్లు, ఆయిల్ సబ్సిడీ, కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా ఆర్థిక ప్రయోజనాలను చేకూరుస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రమాదాలు సంభవించినప్పుడు అందజేసే ఆర్థిక సహాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిందని వివరించారు. సోమవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నర్సాపురం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ వీసీ హాలు నుంచి ఆన్‌లైన్ ద్వారా జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, ఎమ్మెల్సీ సురేష్ బాబు, మత్స్య శాఖ డీడీ నిర్మల కుమారి, మత్స్యకార కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ బి. చినప్పన్నతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. వేట నిషేధ భృతిలో భాగంగా జిల్లాలోని 2944 మత్స్యకార కుటుంబాలకు రూ.294 లక్షలు అందజేశామని పేర్కొన్నారు. 2200 మందికి ఫించన్లు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేయటం ద్వారా సీడ్ ఫారం నెలకొల్పటం ద్వారా ఆర్థిక లబ్ది చేకూరుస్తున్నామని వివరించారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జిల్లా యంత్రాంగం అనేక చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కార్యక్రమంలో మత్స్య శాఖ డైరెక్టర్ ఎం. నరసింహులు, మత్స్యకార సొసైటీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని బీసీ కాలనీలో సోమవారం ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమ కాలనీకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వపరంగా వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. కాలనీలోని ప్రతి కుటుంబానికి జగన్మోహన్ రెడ్డి సహాయాన్ని అందించడం జరిగిందని, అటువంటి పరిపాలన దక్షత కలిగిన జగన్కు మీరంతా మద్దతుగా ఉండాలని ఎమ్మెల్యే వారిని కోరారు. గత ప్రభుత్వంలో తమకు పింఛన్లు రాలేదని, ఈ జగనన్న పరిపాలనలోకి వచ్చాక తమకు ఆర్థికంగా భరోసా కలిగిందని అనేకమంది మహిళలు చెప్పడం ఎమ్మెల్యేకు ఆనందాన్ని కలిగించింది. అలాగే కాలనీకి సంబంధించి పలు సమస్యలపై ఆయన స్థానికులను అడిగి తెలుసుకున్నారు .వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని స్థానిక సచివాలయం సిబ్బందికి, సర్పంచ్, ఈవోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొర్లె సరయు, ఎంపీపీ అరుణ, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, స్థానిక నాయకులు అల్లు సత్యజి, అల్లు పద్మ, వాక అప్పారావు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు క్రికెట్, కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-కొత్తవలస: సి.ఎమ్. కప్ ప్రైజ్ మని టోర్నమెంట్ కొరకు క్రికెట్, కబాడ్డి క్రీడాకారుల ఎంపిక బలిఘట్టం గ్రామంలో గల ప్రగతి డిఫెన్స్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు దెందేరు జిల్లా పరిషత్ పాఠశాల పి.డి., కె. కృష్ణంరాజు తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన 17 సంవత్స రాలు నిండిన విద్యార్థులు అర్హులని తెలిపారు. అర్హులైన వారు ఉదయం 9 గంటలకు, ఆధార్ జిరాక్స్, పాస్పోర్ట్ ఫోటో తో హాజరుకావాలని తెలిపారు. పురుషులకు, క్రికెట్లో, స్త్రీలకు కబాడ్డి, వాలీబాల్ లో ఎంపిక జరుగుతుందని తెలిపారు. జాతీయ రిఫరి ఎల్.జి.ఎన్. కుమార్, జి. లక్ష్మణ్‌కుమార్, ఎస్.కోట, జి.రవికుమార్, కొట్యాడ, చంద్ర శేఖర్ సమక్షంలో ఎంపిక జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థి సమస్యలపై సంఘటితంగా పోరాడాలి

### దెంకాడ నూతనమండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-దెంకాడ : విద్యారంగ సమస్యలపై విద్యార్థులంతా ఏకమై పోరాటం చెయ్యాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పావని అన్నారు. ఎస్ఎఫ్ఐ దెంకాడ మహాసభలు సోమవారం మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా 21 మందితో నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ కేంద్రంలో మరియు రాష్ట్రంలో విద్యారంగాన్ని నాశనం చేసే విధంగా ప్రభు త్వాలు తీసుకువస్తున్న విధానాలను అందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని దానికోసం విద్యార్థులందరూ ఏకం అవ్వాలని కోరారు. నూతన మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అభి, మురళీలు ఎన్నిక య్యారని, మండల మహిళ కన్వీనర్‌గా గీతా మాధురి ఎన్నికయ్యారని తెలిపారు. నూతన నాయకత్వంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జె రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ అరవింద్ ,జిల్లా నాయకులు పిబాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 27వ తేదీ వరకు ఆర్టీసీ వారోత్సవాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఈ నెల 27వ తేదీ వరకు వారం రోజులపాటు ప్రయాణికులకు సంతోషకర వారోత్సవాలను స్థానిక శృంగవరపుకోట డిపో పరిధిలో నిర్వహించుచున్నట్లు డిపో మేనేజర్ కె.రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ సేవలు వివరించడంతో పాటు ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించేటట్టు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ఆర్టీసీ సేవలను మరింత క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు గాను సిబ్బంది అందరికీ తగిన సూచనలు ఇస్తూ ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ కె.రమేష్ పేర్కొన్నారు.

## వీర సాగరం గిరిజనులకు న్యాయం చేయాలి

### జనసేన నాయకులు ఆదాడ మోహనరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బాడంగి మండలం,వీరసాగరం గ్రామంలో చేపల చెరువుల మీద బతికే గిరిజనలను, అధికార రాజకీయ నాయకులు, అధికారులు, మత్యకార సొసైటీ వారు కలసి అత్యంత దారుణంగా కలక్టర్ ఆదేశాలను, ప్రభుత్వ జి.ఓ. లను పక్కన పెట్టి,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఆ గిరిజనులకు జీవనాధారం లేకుండా చేసి ఇబ్బందులు గురిచేస్తున్న గిరిజనులకు జనసేన పార్టీ అండగా నిలిచింది.వీరికి న్యాయం చేయాలని జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి,అనంతరం కలెక్టర్ ఎ.సూర్యకుమారి కు వినతిపత్రాన్ని సమర్పిం చారు. ఈ సందర్భంగా నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ వీరసాగరం గ్రామంలో గిరిజనులకు వైసిపి ప్రభుత్వం కల్పించిన గడువు మూడునెలలు గడిచినా సహకార సంఘం, అధికార పార్టీ నాయకులు,డబ్బులు కట్టించుకోకుండా గిరిజనులకు మానసికంగా, వ్యక్తిగత దూషణలతో అవమాన పరుస్తున్నారని ఇటువంటి గిరిజనులకు న్యాయం చేయాలని కోరుతూ, కలక్టర్ కు వినతిని సమర్పించాలని, కలెక్టర్ అక్కడికక్కడే ఆర్.డి.ఓ. ను పిలిచి, వీరస్థాగారం గ్రామాన్ని సమస్యాత్మక గ్రామంగా గుర్తించి, గిరిజనులకు న్యాయం చేయాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన కలక్టర్ కు కృతజ్ఞతలు తెలు పుతున్నానని, త్వరలోనే గిరిజనులకు సహకార సంఘం ద్వారా డబ్బులు కట్టించుకొని, జీవనాధారమైన చేపలు చెరువులను అప్పజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు త్యాడ రామకృష్ణారావు (బాలు) వీర సాగరం గ్రామస్థులు, దళిత, గిరిజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్‌కు సంక్షేమ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-చీపురుపల్లి : మండల పరిషత్ ఆఫీస్‌లో చీపురుపల్లి రెవిన్యూ డివిజన్ స్థాయి లో వున్న ట్రాన్స్ జెండర్స్ (హిజ్రా)లకి వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైస్సార్ పార్టీ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువనాయకుడు బెల్లానవంశీ కృష్ణ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మాట్లాడుతూ సమాజంలో హిజ్రాలను చిన్నచూపు చూస్తూ, హేళనకు గురి అవుతున్న పరిస్థితిలలోజగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి వారికి రేషన్ కార్డు లు, ఆధార్ కార్డు లు మంజూరుతో పాటు, ప్రతినెలా 3000వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నారు అని తెలిపారు, అలాగే వీరికి ఏదయినా స్కిల్డ్ వర్క్ లో ట్రెనింగ్ ఇచ్చి స్వయం ఉపాధి మార్గం కూడా ప్రభుత్వం చూపిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో వికలాంగుల శాఖ ఏడీ జగదీష్, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, సబ్ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు, సీఎస్‌డీటీ రామారావు కన్వీనర్ కొండబాబు, బైరెడ్డి లక్ష్మణరావు, ఇతర శాఖలఅధికారులు, ట్రాన్స్ జెండర్స్ పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ తోనే నాప్రయాణం

### -యువనేత గురాన అయ్యలు -త్వరలోనే జనసేనలోకి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జనసేన అదినేత పవన్ కళ్యాణ్ తో కలసి ప్రయాణించేందుకు నిర్ణయం తీసుకున్నానని, త్వరలోనే మంచి ముహూర్తం చూసి జనసేన పార్టీలో చేరుతానని ప్రముఖ వ్యాపారవేత్త, సంఘసేవకులు, యువనేత గురాన అయ్యలు అన్నారు. సోమవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న హోటల్ జి.ఎస్.ఆర్. ఇంటర్నేషనల్లో మీడియా సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 న హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ ను మర్యాద పూర్వకంగా కలిశానని,స్వతహాగా మెగా ఫ్యామిలీకి అభిమానినని,గతంలో ప్రజారాజ్యం పార్టీ, యువరాజ్యం విభాగంలో పనిచేశానని, పవన్‌కళ్యాణ్ ఆయన ఆలోచనా విధానాన్ని ముందునుండి చూసిన వాడినని, అందుకే పవన్ కళ్యాణ్ ఆశయాలకోసం నడుద్దామని నిర్ణయిం చానని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన మాట్లాడుతూ అన్యాయమైన, స్వార్థపూరిత రాజకీయ పాలనా వ్యవసను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెబుతూ, జనసేన సిద్ధాంతాలు, పవన్‌కళ్యాణ్ పోరాటస్ఫూర్తి, అందరికీ సమన్యాయం, మంచి చేయాలనుకునే పవన్ నాయకత్వం నచ్చిందని, మంచి సుపరి పాలన ఇచ్చే పవన్‌కళ్యాణ్ నాయకత్వాన్ని అందరూ బలపరిచే సమయం ఆసన్నమైందని అన్నారు.గతంలో ప్రజారాజ్యం పార్టీలో పనిచేసినవారు, వివిధ పార్టీల్లో కష్టపడినా గుర్తింపు లేనివారు జనసేన పార్టీలో చేరి మద్దతు ఇవ్వాలని కోరారు. జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి, జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలను,స్థానిక సమస్యలపై అధినేత పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టి,వాటిపై పోరాడుతూ పార్టీ బలోపేతం దిశగా ముందుకెళ్తనని తెలిపారు.

## భూ దందాలు చేస్తున్నది వైకాపాయే...!

### బొబ్బిలి టీడీపీ ఇన్‌ఛార్జి బేబీనాయన

విశాలాంధ్ర-రామభద్రపురం: వైకాపా నాయకులే భూ దందాలు ఎక్కువగా చేస్తున్నారని బొబ్బిలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నాయకులు బేబీ నాయన అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామభద్రపురం నడిబొడ్డున పది కోట్లు రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం దారుణమని అన్నారు. గతంలో ఆ ప్రదేశంలో వెలుగు కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం ఉండేవని అన్నారు. కొంతకాలంగా కార్యాలయాలు నిరుపయోగంగా ఉండడంతో మండల కేంద్రానికి చెందిన కొంతమంది వైసీపీ నాయకులు ఆ భూమిపై కన్ను పడింది. 1966లో రామభద్రపురం గ్రామానికి చెందిన మూడ్డల వారి కుటుంబం ప్రభుత్వ కార్యాలయాల అవసరం నిమిత్తం దార దత్తం చేసింది. అప్పటినుంచి ఆ భూభాగంలో పశువుల ఆసుపత్రి,, వెలుగు కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం ఉండేది. గత నాలుగు ఐదు సంవత్సరాల నుంచి నూతనంగా వెలుగు కార్యాలయం నిర్మించడంతో ఆ భవనాలు ఖాళీగా ఉన్నాయి. దానిని అలుగా తీసుకొని మండల కేంద్రానికి చెందిన వైకాపా నాయకులు కబ్జా చేశారు. జిల్లాలో ఉన్న ఒక ముఖ్య నేత అండదండలతో కలెక్టర్ కార్యాలయం నుంచి అనుమతులు తీసుకుని వచ్చి ఆ భూమి తనది అంటూ ఈ మధ్య కాలంలో వన్ బి చూపిస్తున్నారని అన్నారు. ఒకసారి ప్రభుత్వానికి దారాదత్త చేస్తే జీవితాంతం ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని అన్నారు. అలాకాకుండా స్థానిక రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి రాజకీయ నాయకులు మరల ఎవరైతే గతంలో ప్రభుత్వ కార్యాలయాలకు దార దత్తం చేశారు వారికే ఆ భూమిని అప్పగించడం విడ్డూరంగా ఉందని అన్నారు. స్థానిక సర్పంచు ఆ ప్రాంతంలో మార్కెట్ అభివృద్ధి నిమిత్తం గతంలో తాసిల్దార్ కు దరఖాస్తు చేశారు. ఆ భూమిని పంచాయతీ కాకుండా వైకాపా వ్యక్తులకు అప్పగించడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని అన్నారు. కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని వైకాపా నాయకులు కబ్జా చేస్తే తెలుగుదేశం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు. అవసరమైతే కోర్టుకు వెళ్లైనా ప్రభుత్వ భూమిని కాపాడుతామని అన్నారు. మండలంలో అధికార పార్టీ నాయకులు ఆగడాలు పెచ్చు మీరుతున్నాయని అన్నారు. జిల్లా స్థాయి అధకారులు తక్షణమే స్పందించి 98 సర్వేనెంబర్1-ఎలో ఉన్న 20 సెంట్లు ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయవలసి వస్తుందని బేబీ నాయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతల రామకృష్ణ రామభద్రపురం, సర్పంచ్ రవ్వ ఈశ్వరావు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కర్రోతి తిరుపతిరావు, టీడీపీ మండల అధ్యక్షులు కరణం భాస్కరరావు, మండల టీడీపీఅధికార ప్రతినిధి బెవర చిన్నారావు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సిరిపురపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చిన్నమ్మ తల్లి మాస్టారు. జన్ని వలస మాజీ సర్పంచ్ వోగు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కార్మిక శాఖ మొద్దునిద్ర !

### సిటూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావమ్మ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రంలో ఉన్న ఫ్యాక్టరీలలో ప్రతిరోజు ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని. అయినప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టకుండా తమకేమీ పట్టనట్లు కార్మిక శాఖ నిద్రపోతోందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బరావమ్మ కార్మిక శాఖ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో ఆది, సోమ రెండు రోజులు పాటు నిర్వహించిన సిఐటియు జిల్లా 10వ మహాసభలు సందర్భంగా మండలంలోని పోతనాపల్లి గ్రామం వద్ద గల తిరుమల సాయి కళ్యాణ మండపం వద్ద సోమవారం విలేకరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాద యాత్రలో ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని, తాను అధికారంలోకి వస్తే ఈ ప్రాంతంలో మూతపడ్డ ఫ్యాక్టరీలు అన్నింటినీ తెరిపిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మూతబడ్డ ఫ్యాక్టరీలను శాశ్వతంగా మూతపడే విధంగా చేశారని విమర్శించారు. ఇక నడుస్తున్న నెల్లిమర్ల జూట్ మిల్లులో 5వేల మంది కార్మికులు పనిచేసేవారని, కానీ నేడు ఆ సంఖ్య రెండు వేలకు తగ్గిందని ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా గరివిడి ఫెర్రోలెన్ కంపెనీలో 8 వందల మంది పనిచేసే వారని, కానీ నేడు 115 మంది మాత్రమే పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా బొబ్బిలి మైతాన్ కంపెనీకి సంబంధించి భూములు ఇచ్చిన వారు 270 మంది పనిచేసేవారు. స్థానికులకే 70 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని అసెంబ్లీ లో తీర్మానం చేసినప్పటికీ కరోనా సమయంలో కంపెనీకి భూములు ఇచ్చిన వారిని, స్థానికులను తొలగించి స్థానిక ఎమ్మెల్యే అండతో ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తెచ్చి కంపెనీలో పెట్టుకున్నారు. ఇది అన్యాయమని సిఐటియుగా ప్రశ్నిస్తే ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలబడకుండా స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కార్మిక సంఘ నాయకుల పైనా, కార్మికుల పైన 320 కేసులను పెట్టి 40 రోజులు పాటు రిమాండ్ చేశారన్నారు. అందులో 30 మంది మహిళలు కూడా ఉన్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ రాష్ట్రంలో కార్మిక శాఖ ఉందో లేదో అర్థం కావడం లేదని, ఇటీవల కంపెనీలలో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని అటు కంపెనీల శాఖ గాని, కార్మిక శాఖ గాని ఎటువంటి చర్యలు లేకుండా కుంభకర్ణుడు నిద్ర వహిస్తుందని అన్నారు. స్కీం వర్కర్లు కరోనా టైములో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించారని. వారికి అతి తక్కువ వేతనాలు ఇవ్వటమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తించకుండా చేశారని అన్ని అంశాలపై ఈ జిల్లా మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యచరణ పై తీర్మానాలు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటూ జిల్లా అధ్యక్షులు జి అప్పలసూరి, సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాల బారిన పడ్డవారికి జీవనోపాధి కల్పించాలి

### కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: మద్యపానం, ఇతర చెడు అలవాట్లకు బానిసలైన వారిని గుర్తించి వారిలో మార్పు తీసుకురావాలని, వారికి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. నాటుసారా తయారీలో భాగస్వామ్యం కావటం, విక్రయించటం, తాగుడికి బానిసలుగా మారిన వారిని గుర్తించి వారిని ప్రత్యామ్నాయ వృత్తుల వైపు మళ్లించాలని సూచించారు. స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం వారు గుర్తించిన వారికి వివిధ విభాగాల ద్వారా ఆర్థిక చేయూత అందించటం ద్వారా జీవనోపాధి కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఏడు మండలాల పరిధిలో నాటుసారా తయారీ, విక్రయం, తాగుడు వంటి వాటి చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో భాగస్వామ్యమైన వారికి జీవనోపాధి కల్పించే విషయమై కలెక్టర్ తన ఛాంబర్లో సోమవారం వివిధ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. స్పెషల్ ఎన్ఫోర్స్ మెంటు విభాగం గుర్తించిన 110 మందిలో ఇప్పటికే 88 మందికి వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా రూ.43 లక్షల మేర రుణాలు ఇప్పించి జీవనోపాధి కల్పించామని డీఆర్డీఏ ఏపీడీ కలెక్టర్ కు ఈ సందర్భంగా వివరించారు. మిగిలిన 22 మందికి త్వరలోనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే పలువురు టెంటు హౌస్, ఆటోలు, నెట్ సెంటర్లు, కొబ్బరి వ్యాపారాలు చేసుకుంటున్నారని, మిగిలిన వారు పశువుల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నారని వెల్లడించారు.సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీదేవీ రావు, సెబ్ ఏసీ శైలజా రాణి, ఎస్.డి.సి. పద్మావతి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గోవిందరావు, మెప్మా పీడీ సుధాకర్, పశు సంవర్ధక శాఖ జేడీ రమణ, బీసీ కార్పొరేషన్ ఈడీ పెంటోజీరావు, ఏఎల్ డీఎం, డీఆర్డీఏ ఏపీడీ, ఏపీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పురిటి పెంటలో వెల్ నెస్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం మండలం లోని పురిటి పెంట గ్రామంలో నిర్మించిన వెల్నెస్ సెంటర్ ని గజపతినగరం శాసనసభ్యులు సోమవారం సాయంత్రం ప్రారంభించారు అనంతరం మరికొన్ని గదులను ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు జడ్పిటిసి గార తౌడు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక ప్రారంభించారు. ఈ సందర్భంగా మరుపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణారెడ్డి ఎమ్మెల్సీ సురేష్ బాబుకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ తాసిల్దార్ అరుణ కుమారి పంచాయతీరాజ్ జేఈ అప్పలనాయుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాని బాబు పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ వైసీపీ నాయకులు మండల సురేష్ పల్లి సంజీవరావు కర్రి రామానాయుడు కర్రి నానాజీ పైడ్రాజు, రేగ సురేష్ పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేసన్‌లో వాహనాలు వేలం

విశాలాంధ్ర-రామభద్రపురం : గతంలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను ఈనెల 23న, బుధవారం వేలంపాట వేస్తున్నామని స్థానిక ఎస్సై బి సురేంద్ర నాయుడు సోమవారం ప్రకటనలోతెలిపారు. గతంలో వేలంపాటనిర్వహించినప్పటికీ కొన్ని వాహనాలు వేలంపాట లో ఎవరు పాడలేదని తెలిపారు. అలాగే అ వహనాలు మరికొన్ని వాహనాలు కలిపి బుధవారం జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి శైలజ, మరియు బొబ్బిలి డిఎస్పి మోహనరావాదేశాల మేరకు వేలంపాట నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వ్యక్తులు ఉదయం 10 గంటలకు రామభద్రపురం పోలీస్ స్టేషన్లో హాజరు కవాలని కోరుచున్నాం.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బొబ్బిలి పురపాలక సంఘం 12వ సచివాలయం 24వ వార్డు మల్లంపేటలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.స్థానిక నాయకులతో కలిసి ప్రతీ గడప గడపకు వెళ్లి మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దానిలో భాగంగానే ప్రజల చెంతకు వస్తున్నట్లు స్థానికులకు తెలియజేసారు.ప్రతీ పేదవాడు ఏ పార్టీలో ఉన్నాసరే వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఎలాంటి రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన వారికి నేరుగా వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.మూడేళ్ళలో ఆ కుటుంబం పొందిన లబ్ధిని ఎమ్మెల్యే శంబంగి వివరించి బుక్ లేట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, వైస్ చైర్మన్,చెలికాని మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యకులు శంబంగి వేణుగోపాలనాయుడు,బుడా చైర్మన్ ఇంటి పార్వతి పట్టణ పార్టీ అధ్యక్షులు ఇంటి గోపాలరావు,24వార్డు కౌన్సిలర్ ఇంటి గోవింద,వార్డు కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,కో-ఆప్షన్ సభ్యులు,పట్టణ వైసీపీ నాయకులు,ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,పాల్గొన్నారు.

## తుమ్మిక పల్లి రేషన్ డీలర్ల పై 6 ఏ కేసు నమోదు



విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని తుమ్మిక పల్లి రేషన్ డీలర్ బెంజుపల్లి రామ సూర్యం పై 6 ఏ కేసు నమోదు చేశామని గజపతినగరం సి ఎస్ డి టితెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గజపతినగరం మండలంలోని లింగాలవలస తుమ్మిక పల్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం పంపిణీ పై ఆకస్మిక తనిఖీ నిర్వహించామని తెలిపారు. లింగాల వలస డీలర్ సక్రమంగా పంపిణీ చేస్తున్నారని అన్నారు. అలాగే తుమ్మాపల్లి రేషన్ డిపోలో ఐదువేల ఎనిమిది కిలోల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు డీలర్ రామ సూర్యం పై 6 ఏ కేసు నమోదు చేయడంతో పాటు జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. ఈ మేరకు జిన్నాం రేషన్ డిపో డీలర్ బాణాల రామకృష్ణ కు బాధ్యతలు అప్పగించామన్నారు.

## సచివాలయాన్ని అధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలోని జయతి గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాన్ని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్ రవీంద్ర సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయం సిబ్బంది హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. సకాలంలో విధులకు హాజరుకావాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు అందించిన వినతులను సత్వరమే పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు. అలాగే సచివాలయ పరిధిలో జగనన్న కాలనీ లేఔట్లలో గృహ నిర్మాణాల పనుల పై ఆరాతీశారు. త్వరితగతిన ఇతర అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. త్వరితగతిన గృహ నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమములో పంచాయతీ విస్తరణ అధికారి రవికుమార్ సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: పథకాలను సకాలంలో పూర్తిచేయుటకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలుజరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.హౌసింగు పై సమీక్ష నిర్వహిస్తూ లేఅవుట్లలో పనులు పూర్తిచేయాలన్నారు. గ్రౌండింగు పూర్తిచేయాలని తెలిపారు. భూసేకరణకు సంబం ధించిన ఫైల్స్ వెంటనే పంపించాలన్నారు. అధికారులుప్రతిరోజు లే అవుట్లు పరిశీలించి పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిల్స్ కూడా వెంటనే చెల్లింపులు చెయ్యాలని తెలిపారు. ప్రాధాన్యత భవనాలు, జలజీవన్ మిషన్ పనులు పూర్తిచేసి బిల్స్ సబ్మిట్ చెయ్యాలన్నారు. నాడు - నేడు పనులు పూర్తిచేయాలని, పాఠశాలలలో రిపేర్లకొరకు స్కూలు మెయింటెన్స్ ఫండ్ యివ్వడం జరుగుతుందని దానినుండి ఖర్చుచేసి పాఠశాలలలో చిన్నచిన్న రిపేర్లు చేసి మౌళిక సదుపాయాలలో యిబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో 190 పాఠశాలలలకు, 92 అంగన్ వాడి కేంద్రాలకు, ఎనిమిది జూనియర్ కళాశాలలకు ప్రహారీ గోడలు నిర్మించుటకు ప్రభుత్వం అనుమతులు యిచ్చిందని, వాటికి సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నూతన సేకరణ విధానంలో దాన్యం సేకరణ జరగాలని తెలిపారు. రెండు లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, మిల్లర్లకు రైతులకు సంబంధం లేకుండా, దళారులు ప్రమేయం లేకుండా సేకరణ విధానం రూపొందించడం జరిగిందని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించే ఉద్దేశం తో ప్రభుత్వం చేపట్టిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని, రైతులకు మెరుగైన సేవలు, గిట్టుబాటుధర అందించాలన్నారు. ఈ విధానంలో సరిగా సేకరణ జరిగితే మూడు లేక నాలుగురోజులలోనే రైతుకు డబ్బులు జమ అయ్యే అవకాశం కలదని తెలిపారు. వైద్యశాఖకు సంబంధించి ప్రజలందరికీ ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి ఆరోగ్య మిషన్ కార్డులు డౌన్ లోడు చేసి అందించాలని తెలిపారు. దీనికి సంబంధించిన డేటా వాలంటీరు యాప్ లో పొందుపరచడం

జరిగిందని, వారు కార్డుల డౌన్లోడ్ చేసి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.టి.బి. పేషంట్లకు పౌష్టికాహారం అందించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, టి.బి. పేషంట్లను గుర్తించి సంబంధిత యాప్ నందు నమోదు చేసి వారికి ఈ అవకాశాన్ని వినియోగించుకొనే విధంగా చూడాలని, ఈ పథకంలో చక్కగా పనిచేసిన అధికారులను గవర్నరు చేతుల మీదుగా సన్మానించుట జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆనంద్, ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా మహిళా శిశుసంక్షేమఅధికారి జి.వరహాలు, మండల తహశీల్దారు, ఎం ఎంపిడిఒలు పాల్గొన్నారు.

## 26న వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ రాక

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి ఈ నెల 26వ తేదీన జిల్లాకు వస్తున్నారని జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్ తెలిపారు. 26వ తేదీ ఉదయం 9 గంటల 30 నిమిషాలకు పార్వతీపురం చేరుకుంటారని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రతినిధులతో జరిగే సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు ఉద్యాన కళాశాలను సందర్శిస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం బయలుదేరి విశాఖపట్నం వెళతారని ఆయన చెప్పారు.

## విజయవంతంగా అన్నా క్యాంటీన్ నిర్వహణ అభినందనీయం

### మాజీ ఎమ్మెల్సీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-పాచిపెంట: మండల కేంద్రమైన పాచిపెంటలో ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ద్వారా వందలాది మందికి ఉచిత భోజనం పెట్టడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు మండల కేంద్రమైన పాచిపెంటలో గత పది వారాలుగా నిరంతరాయంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ను ఆమె సోమవారం సందర్శించి పేదలకు భోజనాలు వడ్డించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేదలకు కేవలం ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా భోజనం లభించేదని ఈ క్యాంటీన్ ద్వారా ఎంతో మంది చక్కని భోజనం కేవలం ఐదు రూపాయలకే తినేవారని ఆమె అన్నారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడి అన్నా క్యాంటీన్లు మూసివేయడం పేదలు రిక్షా కార్మికులు పొట్ట కొట్టడమేనని అన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు స్వచ్ఛందంగా సొంత డబ్బులతో అన్నా క్యాంటీన్ నిర్వహించి పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు మండల కేంద్రమైన పాచిపెంటలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెండింటి ప్రసాద్ బాబు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిరంతరాయంగా అన్నా క్యాంటీన్ నిర్వహించడం గర్వకారణమని అభినందనీయమని ఆమె ప్రశంసించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్ పి భొంజుదేవ్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దిశ యాప్ పై విద్యార్థులకు అవగాహన.



విశాలాంధ్ర-భామిని: భామిని మండలంలోని ఆదర్శ పాఠశాలలో పార్వతీపురం మన్యం జిల్లా దిశ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ బి. రేవతి ఆధ్వర్యంలో దిశ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం దిశ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతీ ఆడపిల్ల చరవాణి లో దిశ యాప్ ను ఇన్స్టాల్ చెయ్యాలని, ఆపద సమయంలో ఈ యాప్ ద్వారా కుటుంబ సభ్యులకు, సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం చేరే విధంగా చేయాలని వెంటనే మీకు అన్నీ సందర్భాలలో రక్షణ కల్పిస్తుందని అవగాహన కల్పించారు. దిశ యాప్ వినియోగం, ఇన్స్టాలేషన్ విధానం గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్ కాన్స్టేబుల్ ఎస్. ప్రతాప్, పోలీస్ ఎం. క్రాంతి కుమార్, నవీన్ కుమార్ మహిళా పోలీస్ చందన, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రఘుపాత్రుని శివకుమార్ పాల్గొన్నారు.

## పెదబోగిలి మేజర్ పంచాయతీలో శానిటేషన్, అభివృద్ధి పనులు చేయించండి

విశాలాంధ్ర-సీతానగరం: మండలములోని పెదబోగిలి మేజర్ పంచాయతీలో శానిటేషన్ పనులు చేయించాలని, సీతానగరం, పెదబోగిలి, అప్పయ్యపేట, బుడ్డిపేట గ్రామాలలో అభివృధి పనులు చేపట్టాలని ఉప సర్పంచ్ అరవింద్, ఎంపీటీసీలు కిరణ్, సూర్యనారాయణ వార్డు సభ్యులు పిన్నింటి రామారావు, బి.రామారావు తదితరులు ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.సోమవారం సాయంత్రం వారంతా కలిసివెళ్లి ఎంపిడిఓవద్ద మేజర్ పంచాయతీ సమస్యలపై ఏకరువు పెట్టారు. సర్పంచ్, సిబ్బంది తమకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని, బల్బులు వంటి చిన్న పనులు కూడా చేయడం లేదని వారి అవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా స్పందించి పంచాయతీలో శానిటేషన్, అభివృద్ధి పనులు చేసేలా చర్యలు తీసుకోవాలనివారు కోరారు.

## జిల్లా కేంద్రం పాత బస్టాండ్ ను పట్టించుకోండి

### రోడ్లు ఎలాగూ వేయలేరు కనీసం గోతులు కప్పండి : జనసైనికులు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం పాత బస్టాండ్ ను పట్టించుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ. ఆనందను జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్ తదితరులు కలసి జిల్లా కేంద్రం పార్వతీపురం పాత బస్టాండు, రాయగడ రోడ్డు, దీప్తి లాడ్జింగ్ ప్రాంతాల్లో రోడ్డు గోతుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత బస్టాండు, రాయగడ రోడ్డు, దీప్తి లాడ్జింగ్ కూడలిలో ఉన్న రోడ్లపై పెద్దపెద్ద గోతులు పడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ గతంలో తాము నిరసన చేపట్టామని, దానికి స్పందించిన అధికారులు అప్పట్లో రాయి క్రషర్ బుగ్గి తెచ్చి ఆగోతులలో పోసేసి చేతులు దులుపుకున్నారన్నారు. అప్పటినుంచి ప్రజలకు మరిన్ని కష్టాలు మొదలయ్యాయని ఆ రహదారి గుండా ఒడిస్సాకు వందలాది వాహనాలు ప్రతిరోజు రాకపోకలు సాగిస్తున్నాయని, అందులో అధికంగా భారీ వాహనాలు ఉన్నాయన్నారు. దీంతో వాహనం వచ్చిన ప్రతిసారి దుమ్ము, ధూళి రేగి అక్కడ ప్రజలు నివసించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఆ జంక్షన్ లోని వ్యాపారులతో పాటు నివాసితులు సైతం అక్కడ నివసించలేని దుస్థితి నెలకొందన్నారు. ఇళ్లల్లో వండుకున్న వంటలతో పాటు సామాన్లన్నీ దుమ్ము దూళితో నిండిపోతున్నాయని, వ్యాపారుల సరుకులన్నీ మట్టి కొట్టుకుపోతున్నాయని అన్నారు. ప్రజలు దగ్గు, జలుబు, గొంతు నొప్పులతో బాధపడుతున్నారన్నారు. కొత్త రోడ్లు ఎలాగు వేయలేరు, కనీసం గోతుల నైనా పూడ్చాలని కోరారు. వీలైతే ఒక్కసారి ఫీల్డ్ విజిట్ కి రావాలని కోరారు. మొదట్లో ఒకసారి జిల్లా కలెక్టర్ సైకిల్ పై వచ్చారని అప్పుడు ఆయన చూసిన గోతులు, రోడ్డుపై పశువుల సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. వీలు చూసుకుని ఒకసారి క్షేత్రస్థాయిలో పర్యటించి పాత బస్టాండ్ లో రోడ్డు సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పాతబస్టాండ్ లో వాహనాలు వచ్చే సమయంలో దుమ్ము ధూళి చెలరేగే దృశ్యాన్ని సెల్ ఫోన్లో జాయింట్ కలెక్టర్ కు చూపించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆనంద్ స్పందించి మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించగా ఆర్ అండ్ బి ప్రతినిధి మాట్లాడుతూ వచ్చేనెల 8న టెండర్ ఉందని టెండర్ జరిగాక పనులు ప్రారంభించే అవకాశం ఉందని బదులిచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం ముందే, దుమ్ము దూళి రేగుతోందని, ఆర్ అండ్ బి అధికారులు రాకపోకలు సాగించే రహదారి గోతులమైందన్న విషయాన్ని ఎవరో చెబితే చేయడం కాదని, చిత్తశుద్ధి ఉంటే అధికారులు ఈ పాటికి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాల్సి అవసరం ఉందన్నారు.

## బోయ వాల్మీకి బెంతూ ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

విశాలాంధ్ర-పార్వతిపురం రూరల్: బోయ వాల్మీకి బెంతూ ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో గిరిజన సంఘాలు డిమాండ్ చేశారు సోమవారం ఈ సందర్భంగా పార్వతీపురం పట్టణంలో ర్యాలీని నిర్వహించి నినాదాలు చేసిపార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఐటీడీఏ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ నిశాంత్ ఐటిడిపిఓ విష్ణు చరణ్ కు వినతి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా గిరిజన సంఘ నాయకులు మాట్లాడుతూ గవర్నర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు బోయ వాల్మీకి బెంతూ ఒరియా కులాల వారికి ఎస్టీ జాబితాలో చేర్చొద్దని అన్నారు. టిఎస్సి తీర్మానం లేకుండా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ క్షారం శివాజీ బోయ వాల్మీకి బెంతు ఒరియ్యా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని 2014లో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనను రప్పించాలని రద్దు చేయాలన్నారు. ఇదివరకే బెంతు వాల్మీకి కులాలపైట్కు అధ్యయనం జెసి కమిషన్ 2017 నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు రామస్వామి సీతారాం గౌరమ్మ తో పాట్టు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## నీలాటిరేవు రోడ్డుకు నిధులు మంజూరు చేస్తా : ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర-సీతానగరం: సీతానగరంలోని కమలాతోట నీలాటి రేవుకు రోడ్డు కోసం నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు .సోమవారం ఆయన సీతానగరంమండల కేంద్రంలోని నీలాటి రేవును స్థానిక నేతలతో కలిసి సందర్శన చేశారు. అలాగే గతంలోతాను సుంకరివీధి ప్రజలకు ఇచ్చిన హామీమేరకు కమలా తోటలో గృహనిర్మాణ శాఖ కార్యాలయం ప్రక్కన కాపు కార్పొరేషన్ నిధులతో కళ్యాణ మండపం భవనం నిర్మాణానికి కూడా నిధులు ఉన్నందున త్వరలో శంకు స్థాపన ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల,సీతానగరం, పెదబోగిలి, బుడ్డిపేటఅప్పయ్యపేట నాయకులు పాల్గొన్నారు.

## 23న నియోజకవర్గ స్థాయి క్రీడా ఎంపికలు

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పేరున రూ. 50 లక్షల నగదు బహుమతి క్రీడా విజేతలకు ఇవ్వబడునని, ఈ క్రీడా పోటీలు నాలుగు దశలలో నిర్వహించబడునని, రాష్ట్ర స్థాయిలో కబడ్డీ, వాలీ బాల్ (స్త్రీ పురుషులకు), క్రికెట్ (పురుషులకు) పోటీలను నియోజకవర్గ, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిలలో (నాలుగు దశలలో) నిర్వహించబడునని పార్వతీపురం మన్యం జిల్లా ముఖ్య క్రీడా శిక్షకులు ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్వతీపురంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యం లో ఈనెల 23వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు పార్వతీపురం ఆర్.సి.యం. స్కూల్, స్థానిక చాకలి బెలగాంలో గల ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, వాలీ బాల్ (స్త్రీ పురుషులకు), క్రికెట్ (పురుషులకు) క్రీడా అంశములలో నియోజకవర్గ స్థాయి ఎంపికలు నిర్వహించబడతాయని, 17 సంవత్సరాల వయస్సు పైబడి ఉండాలని, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో ఆసక్తి గల క్రీడాకారులు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయులు ఇన్-ఛార్జ్ నిర్వహణ అధికారి కె. తిరుపతిరావు (ఫోన్ నెంబరు - 9441415652), వ్యాయామ ఉపాధ్యాయులు డిటి గాంధీ (ఫోన్ నెంబరు - 9440530997) సంప్రదించవలసినదిగా కోరారు.

## ఉపాధి విద్యుత్ గృహ నిర్మాణ శాఖ తీరుపై ధ్వజమెత్తిన సభ్యులు

### మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు ఏకరువు

విశాలాంధ్ర -పాచిపెంట : ఉపాధి విద్యుత్ గృహ నిర్మాణ శాఖ తిరుపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు మాండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం వైస్ ఎంపీపీ కొరుపిల్లి దానంజయ ఆధ్వర్యంలో ఎంపీడిఓ లక్ష్మీకాంత్ అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా వ్యవసాయ శాఖ అధికారి కే తిరుపతిరావు వ్యవసాయ శాఖ పనితీరుపై వివరించారు .అనంతరం ఉపాధి శాఖ పనితీరుపై సభ్యులు ధ్వజమెత్తారు. కోటికి పె 0ట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ అధికారుల నిర్లక్ష్యపు వైఖరి వల్ల లక్షలాది రూపాయలు పనులు చేసినప్పటికీ మూడు సరసభ్య సమావేశాలు జరిగిన ప్రతి సమావేశంలో ఈ విషయాన్ని లేవనెత్తిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు . సి సి రోడ్లు గ్రావెల్ రోడ్లు ప్రహరీ గోడలు నిర్మాణాలు చేపట్టమని అధికారుల నుండి ఆదేశాలు రావడంతో అప్పులు చేసి పనులు చేపట్టినప్పటికీ ఏళ్లు గడుస్తున్న ఇ%శీ%తవరకు ఒక్క బిల్లు కూడా కాకపోవడం అధికారులు తీరుకు అర్థం పడుతుందని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు సర్వసభ్య సమావేశంలో సర్పంచ్అడిగిన ప్రశ్నలకు సమాధానాలు దాటువేయటం మౌనం దాల్చడం ఆ శాఖకు అలవాటైపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు నివేదించి పనులు జరిగిన వాటికి బిల్లులు అ%శీ%దే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోని కోరారు. అలాగే గృహ నిర్మాణ శాఖ అధికారులు తరచూ బదిలీలు కావడం బదిలీపై వచ్చిన అధికారులు జగనన్న గృహ నిర్మాణాలు ముందు చేపట్టిన ఇల్లు నిర్మాణాలు చేపట్టిన ఇల్లు బిల్లులు నేటికీ పెండింగ్ ఉన్నాయని అన్నారు. పాచి పెంట ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలరావూ మాట్లాడుతూ మండల కేంద్రమైన పాచిపెంటలో జగనన్న కాలనీ పనులు కార్యరూపం దాల్చకపోవటానికి అధికారుల మధ్య సమన్వయం లోపం కారణం అని అన్నారు .విద్యుత్ స్తంభాలు వేసి వైర్లు బిగించిన నేటికీ విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల గృహోపకార పనులు జరిగేందుకు తీవ్ర అంతరాయం ఏర్పడి గృహ నిర్మాణాలు అనుకున్న స్థాయిలో జరగడం లేదని అన్నారు. మోదుగ సర్పంచ్ మద్ది సింహాచలం మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో గల మెట్టవలస సార్లపాడు భర్త పురం గ్రామాలకు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల గిరిజన విద్యార్థులు విద్యనభ్యసించడం కష్టతరంగా మారిందని అన్నారు . ఎస్సీ ఎస్టీ కులాల వారికి విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నయని 200 యూనిట్లు లోపు బిల్లులు చెల్లించవద్దని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేసిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల వేలాది రూపాయలు బిల్లులు వస్తున్నాయని గుమ్మడి కూడా ఎంపీటీసీ డోనేరు లచ్చయ్య గొట్టూరు ఎంపీటీసీ శాఖల రాజు అన్నారు ఈ సందర్భంగా ఎంపిడిఓ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ జగనన్న ఇల్లు నిర్మాణాల కింద ఇల్లి స్థలాలు కేటాయించెన వ్యక్తులు గృహ నిర్మాణాలు చేపట్టకపోతే ఇల్లు పట్టాలు క్యాన్సిల్ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు ప్రజాప్రతినిధులు జగనన్న గృహ నిర్మాణాల పూర్తయ్యే విధంగా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొరజన సింహాచలం మాట్లాడుతూ డిసిసి డిపోలు ద్వారా మారుమూల ప్రాంతం గిరిజనులకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు గత నాలుగు నెలలుగా బియ్యం అందించే నిత్యాసర సరుకులు అందించకపోవడం వల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మీసాల నారాయణ వ్యవసాయ మార్కెట్ సలహా మండల సభ్యులు నాదిరెడ్డి మధుసూదన్ రావు తాసిల్దార్ రాజశేఖర్ తో పాటు ఎంపీటీసీలు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి

### రబీ సీజన్లో ప్రాజెక్టుల ద్వారా నీటిని విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారపూడి జగదీష్ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడులి ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు లి వారాడ సుమంత్ నాయుడులి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవి మాట్లాడుతూ ప్రతీ జిల్లాలో పారిశ్రామిక కారిడార్ ను ఏర్పాటు చేయాలని, ఎస్సీ ఎస్టీ బీసీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగుల్ని పూర్తిగా విస్మరించిందని పెద్దవి చేశారు రాష్ట్రంలో పరిశ్రమలు గాని కొత్త ఉద్యోగాలు గాని ఇటువంటి లేకపోవడం వలన నిరుద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని కోరారు. పార్వతిపురం మన్యం జిల్లా లో గల తోటపల్లి జంఝవతి వెంగళరాయసాగర్ పెదంకలం ప్రాజెక్టు కొత్తవలస ఆనకట్ట వరహాల గడ్డ ఒట్టిగడ్డ ప్రాజెక్టు నుండి రబీ సీజన్లో ఆరుతడి పంటల కోసం నీటిని విడుదల చేయాలన్నారు ఈ జిల్లాలో వ్యవసాయం మీద 70 శాతం ఆధారపడి ఉన్నారు ఆయా ప్రాజెక్ట్ పరిధిలో ల ఉన్న రైతు ల తో సమావేశాలు ఏర్పాటుచేసి నీటిని విడుదల చేయవలసిందిగా ఇరిగేషన్ అధికారులకు డైరెక్షన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ సీనియర్ నాయకులు గుంటిరెడ్డి రవి,లంక మహేంద్రనాయుడు, గౌరినాయుడు, రామ్మూర్తి, వెంకట నాయుడు, కోట సుమన్, జాగణ రవి, ప్రదీప్, మజ్జి జయశంకర్, కార్తీక్, ధనుంజయ్, పాలకొండ రాజశేఖర్, దివాకర్, నారాయణరావు పార్వతీపురం నాయకులు పెద్దలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నదిలో విడిచిపెట్టిన రెండులక్షల చేపపిల్లలు

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా తోటపల్లి రిజర్వాయర్లో రెండులక్షల చేపపిల్లలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ విడిచిపెట్టారు. మత్స్య సంపద పెంచేందుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.గ్రామీణ, పట్టణ ప్రాం తాలలో మత్స్య సంపద పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

విశాలాంధ్ర-పాచిపెంట: కార్తీకమాస ఆఖరి సోమవారం కావడంతో మండలంలో గల శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి వేకువజామున నుండే శివాలయాల వద్ద భక్తులు బారులు తీరారు మండల కేంద్రమైన పార్టీ పంటలో వెలసిన మల్లికార్జున ఆలయం వద్ద కర్రివలసలో కరి చర్మండేశ్వర ఆలయం వద్ద గురునాయుడు పేటలో నందీశ్వరాలయం వద్ద మంచాడ వలసలు పార్వతీ పరమేశ్వరుల విగ్రహాల వద్ద సోమవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు అయితే మండలంలో గల పెదసీపురు వలస సమీపంలో వెలసిన పారమ్మ కొండ ఆలయం పై శివపార్వతుల కళ్యాణం జరిపించారు ప్రతి ఏటా కార్తీక మాస ఆఖరి సోమవారం రోజున శివపార్వతుల కల్యాణం నిర్వహించడం ఎక్కడే ఆనవాయితీగా వస్తుంది అయితే ఈ ఏడాది కూడా కమిటీ నిర్వహించిన శివపార్వతుల కళ్యాణానికి మండల్ నుండి కాక సాలూరు రామభద్రపురం ఒడిస్సా బొబ్బిలి తదితర గ్రామాల నుండి భక్తులు శివపార్వతుల కళ్యాణాన్ని కనులారా తిలకించారు ఈ శివపార్వతుల కళ్యాణానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి మాజీ ఎమ్మెల్యే ఆర్ పి భొంజుదేవ్తో పాటు పలువురు భక్తుల పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## స్థలం మంజూరుకు అర్జీ అందజేత

విశాలాంధ్ర-పాలకొండ: పాలకొండ పట్టణ పంచాయతీ పరిధిలో అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటున్న ఎస్ లక్ష్మి, నల్లి అక్కమ్మ, నల్ల సంతోషిణి స్పందన గ్రీవెన్స్‌కు 13వ వార్డు కౌన్సిలర్ బాసూరు కాంతారావు ఆధ్వర్యంలో నగర పంచాయతీ అధికారి బాపినాయుడుకు సోమవారం అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ నిరుపేదలైన వీరికి జగనన్న కాలనీలో స్థలాలు మంజూరు చేసి ఇళ్లు కట్టేవిధంగా సహరించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన బాపినాయుడు పరిశీలన చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తానని హామీ ఇచ్చారు.

## వైద్యుల నియామకం

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : ఏజెన్సీ ప్రాంతంలో గల భద్రగిరి సామాజిక ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు పరిచే భాగం లో ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి చొరవతో కృషితో ఐదు డాక్టర్ పోస్టులు మంజూరు చేయడం జరిగింది . ఈ రోజు గైనకలజిస్ట్, ఇ. యన్. టి. స్పెషలిస్ట్ , ఎనస్తీషియా స్పెషలిస్ట్ డాక్టర్ లు ఈరోజు నియమించబడ్డారు. వారు మర్యాదపూర్వకం ఎమ్మెల్యే ని కలిసి గిరిజన ప్రజలకు మంచి సేవలు అందిస్తామని తెలియజేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## లైబ్రేరియన్ మధుసూదన్ రావు కు ఘన సత్కారం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గరుగుబిల్లి శాఖ గ్రంధాలయ నిర్వాహకులు లైబ్రేరియన్ మధుసూదన్ రావుకు సోమవారం ఘనంగా సత్కరించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా గ్రంధాల శాఖ కార్యాలయంలో గ్రంధాల సంస్థ చైర్మన్ రెడ్డి పద్మావతి, గ్రంథలయ సంస్థ కార్యదర్శి ఎన్ సుమలత, ప్రైవేట్ గ్రంథాల సంస్థల అధ్యక్షులు అబ్దుల్ రహీం తో పాటు సిబ్బంది దుస్సాలులతో పసుపుపచ్చమొలిచ్చి మధుసూదన్ రావు ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మధుసూదన్ రావు శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ గా 33 సంవత్సరాలు పూర్తి చేసి అనేక సేవలను అందించి ఉత్తమ లైబ్రేరియన్ కూడా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. ఇదేవిధంగా అందరూ మధుసూదన్ రావు ను ఆదర్శంగా తీసుకొని గ్రంథాలయాలను నిర్వహించాలని తెలిపారు.

## వికలాంగ పింఛన్లపై పరిశీలన

విశాలాంధ్ర, సీతానగరం: మండలంలోని ఇప్పటికే వస్తున్న వికలాంగ పింఛన్లు పరిశీలన చేస్తున్నట్లు ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన అప్పయ్యపేట గ్రామాన్ని, ఈఓపిఆర్డీ వర్మ చినభోగిలి గ్రామాన్ని, పరిపాలన అధికారి ప్రసాద్ జోగమ్మపేట గ్రామంలో వికలాంగ పింఛన్లు పరిశీలన చేశామన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన భోజన పథకంను పరిశీలించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో సోమవారం గంగన్నపాడు ఎంపీయుపి స్కూల్లో నిర్వహిస్తున్న జగనన్న గోరుముద్ద నూతన భోజన పథకంను పరిశీలించిన ఎంపీడీఓ ఎస్ రామకృష్ణ. ఈ సందర్భంగా ఎంపీడీఓ కొత్త మెనూ ప్రకారం నేటి నుండి పిల్లలకు అందించబడుతుందని దానిని తూచ తప్పకుండా పాటించాలని, నాణ్యమైన పౌష్టిక, శుభ్రతతో కూడిన ఆహారం అందజేయాలని, ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్న పదార్థములు వండే ముందు పరిశీలించి లోపం ఉన్న యెడల స్కూల్ యాజమాన్యానికి తెలియజేయవలసిందిగా భోజన నిర్వాహకులకు ఆదేశించారు. మరియు సౌచాలయములు ఎప్పటికి అప్పుడు శుభ్రపరచాలని సూచించారు. అదేవిధంగా అంగణవాడీ కేంద్రం ను ఆకస్మిక తనికి చేసి ఎజెన్సీ సరఫరా చేసిన స్టాక్ నిల్వలను, స్టాక్ రిజిస్టర్ ను ,పిల్లల యొక్క హాజరు పట్టికను పరిశీలించారు. మరియి చెత్తనుండి సంపద ఏర్పాటు కొరకు తహశీల్దార్ అప్పగించిన సర్వేనంబర్ 91 నందు 5 సెంట్లు భూమిని పరిశీలించారు.ఉపాధి హామీ నిధులతో త్వరగా షెడ్డులను నిర్మించి వాడుకలోకి తీసుకురావాలనీ పంచాయితీ కార్యదర్శివారికి సూచించారు.

## కేడి రోడ్డులో తీరనున్న కష్టాలు

### -తారు రోడ్డు పనులకు శ్రీకారం -రెండు వారాల్లో పనుల పూర్తికి కృషి

విశాలాంధ్ర-వేపాడ : ఎట్టకేలకు కొత్తవలస దేవరాపల్లి రోడ్డులో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. ఐదేళ్ళ క్రితం ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన జరగగా అనివార్యమైన కారణాలు చూపుతూ అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం పనులు జరిగాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఒత్తిడి మేరకు దేవరాపల్లి నుంచి మండలంలోని వావీలపాడు జంక్షన్ వరకూ రోడ్డు నిర్మాణం చేసి అక్కడ నుండి మండలంలోని కృష్ణా రాయుడు పేట శివారు అంకజోష్యులపాలెం సరిహద్దు వరకూ రోడ్డు నిర్మాణం పనులు ఆపేశారు. అప్పటి నుండి మొన్నటి వరకు ఈ రోడ్డులో ప్రయాణం నరకప్రాయంగా మారింది. అలాగే ఈ రోడ్డులో తిరుగుతున్న బస్సులు లారీలు వ్యానులు, బైకుల జీవన పరిమాణం కూడా తగ్గిపోగా ప్రయాణికులు అష్టకష్టాలు పడ్డారు. సుమారు ఐదారు కిలోమీటర్ల పొడవున నిలు వెత్తు గోతులు ఏర్పడగా ప్రజలు పాలకులను తిట్టని రోజు లేదు. ఇదిలా ఉండగా ఎట్టకేలకు ఈ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం కావడంతో కేడీ రోడ్డులోని పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వావిలపాడు నల్లబిల్లి గ్రామాల మధ్య రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సుమారు రెండు వారాల్లో ఈ రోడ్డు పనులు పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. దాంతో పలు గ్రామాలప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-రామభద్రపురం: కార్తిక మాసం ఆఖరి సోమవారం సందర్భముగా మండలంలోని రామభద్రపురం, తారాపురం, నరసాపురం, కొట్టక్కి శివాలయాలు భక్తులతో కిటికీటలాడాయి. వేకు వ జాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మహిళలు అరటి పళ్ళు పసుపు కుంభములతో శివలింగం నకు, నందీశ్వరుడు కు పూజలు చేశారు.

## అలమండ సంత యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో పశువులు సంతలపై నిషేదం ఉన్నప్పటికి వాటిని బేఖాతరు చేస్తు లొట్లపల్లి లో అక్రమంగా పశువులు సంత నిర్వహించిన అలమండ సంత యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు లోగిశ రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం లొట్లపల్లిలో ఆయన మాట్లాడుతూ లంపిస్కిన్ అనే వైరస్ పశువులుకు సోకి వేలాదిగా మరణిస్తున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశువులు సంతలు నిర్వహించకూడదని జిల్లా కలక్టర్ లకు ఆదేశాలు జారి చేసారన్నారు. కానీ అలమండ సంత యాజమాన్యం అదికారులు ఆదేశాలును తుంగలో తొక్కి వేలాది పశువులుతో సంత నిర్వహించారని తెలిపారు.అడ్డుకొని కేసులు పెట్టాలసిన మండల అదికారులు సంత యజమాన్యంపై ఎటువంటి కేసులు నమోదు చేయకపోవడం, కసాయి వారి వాహనాలును అడ్డుకొకపోవడం దారుణమన్నారు. ఈ విషయమై జిల్లా అదికారులు అందరికి పిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు దమరసింగి ఈశ్వరావు, బోని గణపతి, కోట అప్పన్న పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన విద్యార్థికి డీఈఓ అభినందన

విశాలాంధ్ర-డెంకాడ : రేణుగుంటలో జరిగిన రాష్ట్ర స్థాయి సింగిల్ స్టిక్ పోటీల్లో బంగారు పతకం సాధించింధిన డెంకాడ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని లక్ష్మి శ్రీరామ్ రిశిష్ట ను డిఇవో లింగేశ్వరర రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పి సత్యవతి, సిహెచ్ ఆదిలక్ష్మి, బి గోవింద తదితరులు పాల్గొన్నారు.